నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 18 డిసెంబర్ 2023 | KAMAREDDY | పేజీలు : 8
MONDAY, DECEMBER 18, 2023 | | PAGES



అవగాహన సదస్సులు నిర్వహించినా ఫలితం శూన్యం

## ఉల్లంఘనులు
# పెండింగ్‌లో చలాన్లు

- నిబంధనలు తుంగలో తొక్కుతున్న వాహనదారులు
- రోజుకు 200-300 మందికి జరిమానాలు
- ఈ చలాన్లు పంపిస్తున్న పోలీసులు
- సుమారు రూ.10లక్షల 'ఈ-చలాన్ల' పెండింగ్

**రోడ్డు భద్రత** నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించినా మారడం లేదు కొందరు ప్రబుద్ధులు. 'ఈ-చలాన్ల' రూపంలో జరిమానాలు విధించినా పట్టించుకోవడం లేదు. రూల్స్ బ్రేక్ చేస్తూ ఇతర వాహనదారులు, ప్రజలను ప్రమాదాలకు గురిచేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఇష్టారీతిన వాహనాలను నడుపుతున్న వారిని దారిలోకి తెచ్చేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

– నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 17

వివరాలు 4లో



# బియ్యం ధరలకు రెక్కలు

**ఉమ్మడి** నిజామాబాద్ జిల్లాలో బియ్యం ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిరోజుల్లోనే క్వింటాలుకు రూ. 500 నుంచి రూ.800 వరకు ధరలు పెరిగాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు వాడే బీపీటీ, సోనా మసూరి వంటి బియ్యం ధరలు కిలోకు రూ.5 నుంచి రూ.8 మేరకు పెరగడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఇప్పటికే పప్పుల ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యం కూరల్లో వాడే ఉల్లి, వెల్లుల్లి, అల్లం ధరలు రెట్టింపయ్యాయి. బియ్యం ధరల పెరుగుదల కారణాలపై రకరకాల విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వానాకాలానికి సంబంధించిన కొంతమేర ధాన్యం కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలింది. ఇదే అదనుగా రైస్‌మిల్లర్లు, ట్రేడర్లు సైతం కృత్రిమ సృష్టిస్తున్నారా అన్న దిశలో ప్రభుత్వం విచారణ జరిపాల్సిన అవసరం ఉంది. అదే, నిజమైతే బియ్యం బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించకపోతే మున్ముందు బియ్యం ధరలు మరింతగా పెరిగే ప్రమాదమున్నది.

–బోధన్, డిసెంబర్ 17

వివరాలు 3లో

- పది రోజుల్లోనే క్వింటాలుకు రూ.500 నుంచి రూ.800 వరకు పెరిగిన రేటు
- ధాన్యం అధికంగా పండే ఉమ్మడి జిల్లాలో విస్మయం కలిగిస్తున్న పరిస్థితులు
- కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యం తరలడమే కారణమా?
- రైస్‌మిల్లర్లు, ట్రేడర్ల మాయాజాలమా!
- పెరిగిన ధరలతో సామాన్యులకు వెతలు

## ఆడబిడ్డల కష్టాలను తీర్చిన 'కల్యాణలక్ష్మి'

వివరాలు 8లో

- బీఆర్ఎస్ అధినేత పేద కుటుంబాలకు అండగా నిలిచారు..
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి
- 118 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం

## మోస్ట్ వాంటెడ్ లిస్టులో జిల్లా వాసి

- ఎన్ఐఏ లుక్‌అవుట్ నోటీసు
- నిందితుడు పీఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు
- 17 నెలలుగా గాలింపు
- సీపీ ఆదేశాలతో ప్రత్యేక నిఘా

-వివరాలు 3 లో..

## రాజకీయ కుట్రతోనే దుష్ప్రచారం

8

- నా రైస్‌మిల్లుల్లో అక్రమాలు జరుగలేదు..
- రెండు సీజన్ల నుంచి సీఎంఆర్ తీసుకోలేదు
- కొన్ని టీవీ ఛానళ్లు, పత్రికల్లో అసత్య కథనాలు
- ఒక్క నోటీసు కూడా నాకు ఇవ్వలేదు
- బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్